తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

పుష్కరిణిలో మలయప్ప విహారం

తిరుమల, మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:



సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవరోజు ఆదివారం రాత్రి శ్రీదేవిభూదేవులతో కలసి మలయప్పస్వామి జలవిహారం చేశారు. పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, అర్చకులు కర్పూర హారతులిచ్చి తెప్పను కదిలించారు. భక్తులు గోవింద నామస్మరణలు చేయగా దేవదేవుడు అధిరోహించిన తెప్ప పుష్కరిణిలో కదిలింది. ఈ తెప్పోత్సవంలో టిటిడి ఈఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో త్రిపుర ముఖ్యమంత్రి

శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం త్రిపుర ముఖ్యమంత్రి మనీష్ షా కుటుంబసభ్యులతో పూజలు జరిపించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి, ఎఇఒ మోహన్, ఎపిఆర్ఒ రవి, ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్ప శెట్టి తదితరులు వేదపండితులచే స్వాగతం పలికారు.ఈ సందర్భంగా త్రిపుర ముఖ్యమంత్రి ఆలయంలో స్వామి ఆలమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం వారికి మృత్యుంజయ ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలతో పాటు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను ఇఒ బాపిరెడ్డి అందించారు.ఈ కార్యక్రమాల్లో బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, లక్ష్మమ్మలు హాజరయ్యారు. ఏర్పాట్లను ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్సె పెక్టర్ వెంకటస్వామి, దుర్గాప్రసాద్‌లు పర్యవేక్షించారు.

ఉద్యమ స్ఫూర్తితో

ఉద్యమి సభ్యత్వ నమోదు

జనసేన పిఏసి ఛైర్మన్ నాదేండ్ల మనోహర్

తిరుపతి విద్య మార్చి 1 ప్రభాత వార్త

జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యత్వ నమోదు గడువు పెంపు ఉండదని ఆ పార్టీ పిఏసి ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ వెల్లడించారు. ఈనెల 14న పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ నెల 10వ తేదీ లోపు ఉద్యమి సభ్యత్వ నమోదును సాధక్‌లు పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పిఓసి, సాధక్ లు, ముఖ్యనాయకులతో ఆదివారం నగరంలోని ఓ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పిఏసి ఛైర్మన్ నాదేండ్ల మనోహర్ హాజరైయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి మొదట మాట్లాడిన పిఓసి లు, నియోజకవర్గ ఇన్చార్జీలు తాము ఖచ్చితంగా గతం కన్నా ప్రస్తుత ఉద్యమి క్రీయాశీలక సభ్యత్వాన్ని పెంచుతామని సమావేశ వేదిక సాక్షి గా ప్రకటిం చారు. గత ఐదేళ్ళ పాలనలో తాము ఎన్ని ఇబ్బం దులు పడ్డా పవన్ కళ్యాణ్ కోసం నిలబడ్డామని ఖచ్చితంగా పార్టీ బలోపేతం కోసం సభ్యత్వ నమోదును ఇంటింటికి తీసుకెళ్ళి పెంచుతామని వారు స్పష్టం చేశారు. సాధక్‌లు ఇంకా ఉద్యమి క్రీయాశీలక సభ్యత్వ నమోదులో పూర్తిగా నిమగ్నం కాలేదని జనసేన పిఏసి ఛైర్మన్ నాదేండ్ల మనోహనర్ అన్నారు. పార్టీ నాయకత్వంలో కానీ, నామినేటెడ్ పదువుల్లో క్రీయాశీలక సభ్యత్వం ఎంతో కీలకమని ఆయన తెలిపారు. నాయ కత్వం అనేది క్షేత్రస్థాయిలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా తట్టుకుని నిలబడితే దానంతట అదే వస్తుందని ఆయన తెలిపారు. సభ్యత్వ నమోదులో టార్గెట్ పేరిట గ్రూపులు కట్టకూడదని ఆయన కోరారు. పార్టీలో పవన్ కళ్యాణ్ ఒక్కరే బాస్ అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు, ఏపి హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,నగర అధ్యక్షులు రాజారెడ్డి,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి, శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సర్వేపల్లి నియోజకవర్గ పిఓసి సురేష్ నాయుడు, గూడురు నియోజకవర్గ పిఓసి మోహన్, సూళ్ళూరుపేట నియోజకవర్గ పిఓసి ప్రవీణ్, సత్యవేడు నియోజకవర్గ పిఓసి లావణ్య కుమార్, వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జీ తోట కృష్ణయ్య, కీర్తన,

తిరుపతిలో నూతన న్యాయస్థాన సముదాయం

'న్యాయ దేవాలయం' కావాలి

భూమిపూజలో సిజెఐ జస్టీస్ సూర్యకాంత్

తిరుపతి,మార్చి 1ప్రభాతవార్త:

ఆధ్యాత్మికనగరం తిరుపతిలో నూతనంగా నిర్మితంకానున్న 16 కోర్టు భవనాల నూతన కోర్టు సముదాయం " న్యాయ దేవాలయం"గా మారాలని కోరుకుంటున్నానని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ సూర్యకాంత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక్కడికి వచ్చే ప్రతి వ్యక్తి న్యాయం పొందిన ఆనందంతో వెళ్లాలన్నారు. ఆసుపత్రికి వెళ్లిన రోగికి మొదట ప్రాథమిక చికిత్స అందించినట్లే, కోర్టుకు వచ్చే ప్రతి వ్యక్తికి కూడా భద్రత మరియు న్యాయం లభిస్తుందనే నమ్మకం కల గాలన్నారు. ఈ బాధ్యత బార్ మరియు బెంచ్ రెండింటి పై సమానంగా ఉంటుందన్నారు.ఆదివారం ఉదయం దామినేడు వద్ద 16 కోర్టు భవనాల తిరుపతి జిల్లా నూతన కోర్టు సముదాయంకు భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టీస్ జె.కె. మహేశ్వరి, జస్టీస్ పి.ఎస్.నరసింహ, జస్టీస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టీస్ ఎస్.వి.ఎన్. భట్టి, జస్టీస్ జాయ్ మాల్య బాగ్చీ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్‌తో కలసి పాల్గొన్నారు.న్యాయవాదులు ఎంత బాగా వాదిస్తే, తీర్పుల నాణ్యత అంత మెరుగ్గా ఉంటుందని సిజెఐ జస్టీస్ సూర్యకాంత్ అన్నారు. మంచి కారణాలతో ఇచ్చిన తీర్పులు ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని పెంచుతాయని, త్వరలో నిర్మించబడనున్న ఈ కొత్త కోర్టు సముదాయం న్యాయవాదులకు తగిన పని వాతావరణం కల్పిస్తుందన్నారు. దూరదృష్టితో ఆలోచించి భూమిని కేటాయించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానన్నారు. హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఇది పవిత్రక్షేత్రమైన నగరం అయినప్పటికీ, దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థ అభివృద్ధిపై కూడా సమాన శ్రద్ధ చూపుతున్నారని, గతంలో న్యాయమూర్తులు చాలా క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసిన విషయం మనందరికీ

తెలుసని అన్నారు. ఒకప్పుడు మౌలిక సదుపాయాలు లేకపోయినా న్యాయమూర్తి చెట్టు కింద కూర్చొని కూడా న్యాయం చేయగలడు" అని చెప్పేవారని, దానికి సంకల్పం ఉండాలన్నారు. జస్టిస్ జె.కె. మహేశ్వరి మాట్లాడుతూ తిరుమల కొండ కేవలం ఆధ్యాత్మికతకే కాదు, ధర్మానికి ప్రతీకని, న్యాయ సంప్రదాయంలో కోర్టును"న్యాయ దేవాలయం"గా పేర్కొంటామని విశ్వాసం వెలిబుచ్చారు. సుమారు 14.49 ఎకరాల విస్తీర్ణంలో జిల్లా కోర్టు నూతన న్యాయ సముదాయం నిర్మితమవుతోందని, మొత్తం 2,40,904 చదరపు అడుగుల నిర్మాణంలో కేవలం 9 మాత్రమే భవన నిర్మాణానికి ఉపయోగించబడగా, 57 భవిష్యత్ విస్తరణకు కేటాయించబడిందని తెలిపారు. ఈ నిర్మాణ శైలి తిరుపతి గోపురం స్ఫూర్తితో రూపొందించబడిందని తెలిపారు. 16 కోర్టు హాళ్లు, మెడికల్ రూమ్, వంటి సౌకర్యాలు, భవనం గ్రౌండ్ ఫ్లోర్,ఐదు అంతస్తులతో నిర్మించ బడనుందని, దేశంలో మొదటిసారిగా కోర్టు సముదాయంలో ఎస్కలే టర్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల రాకపోకలను సులభ తరం చేశారన్నారు. న్యాయమూర్తులు, చిత్తూరు జిల్లా ఉమ్మడి ప్రిన్సిపల్ జడ్జి జస్టీస్ అరుణ సారికె,అదనపు జిల్లా జడ్జి జస్టీస్ గురునాధం, తిరుపతి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి .గజేంద్ర, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

త్రివేణీ సంగమ స్వర్ణముఖీనది కలుషితమయం 4లో

వరదరాజస్వామి ఆలయం ఎప్పటికి పూర్తయ్యేనా!!

చిరుత దాడిలో దూడ మృతి -ఆందోళనలో రైతులు

నేరనిరోధకవిభాగం ఏఎస్పీగా శ్రీనివాసులు

సప్తగిరీశుని సేవలో

సిజెఐ జస్టిస్ సూర్యకాంత్

తిరుమల, మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ సుర్యకాంత్ దంపతులు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన న్యాయమూర్తుల బృందం ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,అర్చకులు స్వాగతం పలికారు. శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి జెఈఒ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ మురళీకృష్ణ ఉన్నారు.

కాణిపాకంలో

పోటెత్తిన భక్తుల రద్దీ

దర్శనానికి నాలుగు గంటలు సమయం

కాణిపాకం, మార్చి 1 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్దీతో పోటెత్తింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శని,ఆదివారాలు వారంతపు రోజులు కావడం ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం భారీగా తరలి రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో స్వామి దర్శనం కోసం ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు కూడా క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు నాలుగు గంటల సమయం వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

సంచార జాతుల కులాల వారికి

ప్రత్యేక డిఎన్టి సర్టిఫికెట్లు ఇవ్వాలి

- ఎమ్మెల్యేకు సంచార జాతుల నేతల వినతి

ఎమ్మెల్యే రామకృష్ణను కలిసిన సంచార జాతుల నాయకుడు వెంకటేశ్వర్లు

వెంకటగిరి, మార్చి 1, ప్రభాతవార్త

సంచార జాతుల వారికి ప్రత్యేక డిఎన్టి ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని అఖిలభారత సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ వినతి పత్రం అందజేశారు. బీ.సీ జాబితాలోని ఎం.బీ.సీ.లుగా పిలవబడి ఎంతగానో వెనుకబడిన సంచార కులాలకు చెందిన కుటుంబాల గృహాలకు వంద యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా పథకం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సంచార జాతులు వర్గాల కు చెందిన వారు ఆర్థిక అభివృద్ధి చెందుట కొరకు వారికి ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన "సీడ్" పథకాలు విద్య ఆరోగ్య హౌసింగ్ ఇన్సూరెన్స్, స్కిల్ డెవలప్మెంట్ పలు అంశాలపై ప్రత్యేక పథకములు పొందుట కొరకు డిఎన్టి సర్టిఫికెట్ ద్వారా ఆన్లైన్ నందు నమోదు చేసుకుని పొందే విధంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. వీటి నిమిత్తం కేంద్ర సామాజిక న్యాయ శాఖ వారు 2024వ సంవత్సరం జూన్ నెల నందు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ వారికి సంచార కులాల వారికి డిఎన్టి సర్టిఫికెట్ అందజేయమని ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం డిఎన్టి సర్టిఫికేట్ అందజేయని కారణంగా కేంద్ర ప్రభుత్వం మా వర్గాల వారికి అందించు సంక్షేమ పథకాలు పొందలేకున్నామని తెలిపారు. మా హక్కులు కోల్పోతున్నామని గడిచిన 20 నెలలుగా డిఎన్టి సర్టిఫికెట్ మంజూరు కొరకు నిరీక్షిస్తున్నామని తమరి ద్వారా మా సమస్యని ప్రభుత్వానికి తెలియజేసి డిఎన్టి సర్టిఫికెట్ మంజూరు చేయు విధముగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సంచార జాతులు కుటుంబాల గృహాల వారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా అందజేస్తామని ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. మా వర్గాల కుటుంబాల గృహాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సరఫరా అందజేయు విధంగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి అమలుపరచుటకు కృషి కృషి చేయాలని కోరారు. ఈ బిజెపి వెంకటగిరి పట్టణ అధ్యక్షులు పాలా కృష్ణమూర్తి, జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చక్రపాణి పాల్గొన్నారు.

తమిళనాడు పర్యటనకు

బయలుదేరిన కుప్పం రైతులు

కుప్పం ,మార్చి 1 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గానికి చెందిన 40 మంది రైతులు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో తమిళనాడులో వ్యవసాయ క్షేత్ర సందర్శన నిమిత్తం తమిళనాడు పర్యటనకు బయలుదేరారు. రైతులు వెళ్లే బస్సును కుప్పం ఏఎంసీ చైర్మన్ జీఎం రాజు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ ఏడి పల్లవి మాట్లాడుతూ కుప్పం ప్రాంతానికి చెందిన రైతులు తమిళనాడులోని తిరుచ్చి, పెరియా కులం, తే ని , మధురై తదితర ప్రాంతాల్లోని ఉద్యాన శాఖ రీసెర్చ్ సెంటర్లను, అక్కడ సాగుతున్న పంటలను పరిశీలిస్తారని తెలిపారు. ఐదు రోజులపాటు తమిళనాడులో కుప్పం రైతులు పర్యటిస్తారన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన అధికారులు డింపు ప్రియా, వింధ్య ,రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

టెన్త్ ఎగ్జామినేషన్ డ్యూటీలు ఎలా పడితే అలా..

- ఒక స్కూల్‌లో వున్న వారందరికి పరీక్షల డ్యూటీలు
- డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లుగా జూనియర్లు, చీఫ్ ఎగ్జామినర్లుగా సీనియర్లు

చిత్తూరు, మార్చి 1 ప్రభాతవార్త:

ఉపాధ్యాయులకు టెన్త్ పరీక్షల విధులు కేటాయింపులో విద్యాశాఖ తైతక్కలాడుతోంది. మార్చి 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న టెన్త్ పరీక్షల విధుల కేటాయింపు నేరుగా పాఠశాల విద్యాశాఖ కమీషనర్ కార్యాలయం నుండి చేపట్టడంతో ఉపాధ్యాయులకు ఎలా పడితే అలా డ్యూటీ పడ్డాయి. ఈ పరీక్షల విధుల్లో జూనియర్ ఉపాధ్యాయులకు పై స్థాయి పోస్టులు సీనియర్ ఉపాధ్యాయులకు కింది స్థాయి పోస్టులు కేటాయించి వుండటంతో సీనియర్ ఉపాధ్యాయులు రగిలిపోతున్నారు. టెన్త్ పరీక్షల విధులకు సంబంధించి ఏదైనా పాఠశాలల్లో ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకోవాల్సి వుంటే ఆ పాఠశాలలో 50 శాతం మంది ఉపాధ్యాయులను మాత్రమే టెన్త్ పరీక్షల విధుల్లోకి తీసుకోవాల్సి వుంటుంది. టెన్త్ పరీక్షల విధులకు 50 శాతం మంది ఉపాధ్యాయులు వెళితే మిగిలిన ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు బోధన చేస్తారు. అయితే ఈ సారి పరీక్షల్లో అత్యధిక పాఠశాలల్లో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మొత్తం ఉపాధ్యాయులను టెన్త్ విధులకు హాజరు కావాలని ఉత్తర్వులు జారీ కావడంతో ఆ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల పరిస్థితి ఏమిటనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. అంటే టెన్త్ పరీక్షల విధులకు పాఠశాలలో వున్న మొత్తం ఉపాధ్యాయులు హాజరైతే ఆ పాఠశాలకు సెలవు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కుప్పం మండలం సామగుట్టపల్లి యుపి పాఠశాలల్లో ప్రస్తుతం మొత్తం 7 మంది స్కూల్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తుండగా విధులు నిర్వహిస్తున్న 7 మంది ఉపాధ్యాయులకు టెన్త్ పరీక్షల డ్యూటీలు వేశారు. అలాగే పలమనేరు ఉర్దూ హైస్కూల్‌లో మొత్తం ఏడు మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుంటే ఇక్కడ 6 మంది ఉపాధ్యాయులకు టెన్త్ పరీక్షల డ్యూటీలు వేశారు.

అలాగే టెన్త్ పరీక్షల విధుల డ్యూటీలకు హాజరయ్యే ఉపాధ్యాయులు కనీసం 30 నుండి 40 కిమీ దూరంలో పరీక్షల డ్యూటీలకు వేయాల్సి వుంటుంది. అయితే ప్రస్తుతం టెన్త్ పరీక్షల ఉపాధ్యాయుల విధుల డ్యూటీలు పరిశీలిస్తే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పాఠశాల నుండి 60 నుండి 80 కిమీ దూరంలో టెన్త్ పరీక్షల విధులకు హాజరయ్యేలా కొంతమంది ఉపాధ్యాయులకు డ్యూటీలు పడ్డాయి. అలాగే రిటైర్డ్‌మెంట్‌కు సమీపంలో వున్న ఉపాధ్యాయులను పరీక్షల విధులకు వేయకూడదు. అయితే ఈ సారి రిటైర్డ్ కావడానికి సమీపంలో వున్న అత్యధిక ఉపాధ్యాయులకు టెన్త్ విధుల డ్యూటీ పడ్డాయి. అలాగే టెన్త్ పరీక్షా కేంద్రంలో పరీక్షల విధులకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, చీఫ్ ఎగ్జామినర్‌లతో పాటు ఇన్విజిలేటర్లు వుంటారు. అయితే డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినర్లుగా విధులు కేటాయించిన ఉపాధ్యాయులకు సంబంధించి ఈ సారి ఎక్కడా సీనియార్టీ పాటించలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీనియర్లుగా వున్న కొంతమందిని డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినర్లుగా, జూనియర్లుగా వున్న వారికి సైతం చీఫ్ ఎగ్జామినర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ కావడంతో సీనియర్ ఉపాధ్యాయులు గుర్రుగా వున్నారు. ఈ పరిస్థితుల్లో టెన్త్ పరీక్షల విధుల డ్యూటీలను మరోసారి పరిశీలించి నిబంధనల మేరకు ఉపాధ్యాయులకు పరీక్షల విధులు కేటాయించాల్సిన అవసరం వుంది.

కేవీబీ పురం మండలంలో దొంగల బెడద

80 మంది రైతుల మోటార్లు, కేబుల్ వైర్లు చోరీ
న పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న మండల రైతాంగం

కేవీబీ పురం, మార్చి 1 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కేవీబీ పురంలో అర్థరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు రైతుల పంట పొలాల్లో ఉన్నటువంటి విద్యుత్ మోటారు పరికరాలు స్టార్టర్లు, వైర్లను చోరీలు చేస్తున్నారు. రైతులు వివరాల మేరకు రాత్రి వేళలో విద్యుత్ మోటార్లు వాటి పరికరాలు యథాతథంగా ఉన్నాయని రైతులు ఉదయాన్నే తమ పొలాలకు వెళ్లే సరికి అందరి పొలాల్లో స్టార్టర్లు, వాటికి సంబంధించినవైర్లు చోరీకి గురవడం చూసి లబోదిబోమంటున్నారు. వెంటనే రైతులు హుటాహుటిన కేవీబీ పురం పోలీస్‌స్టేషన్‌కి చేరుకున్నారు. ఈ స్టార్టర్లు, వైర్లు వేల కొద్ది రేట్లు కలిగి ఉండడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు కొద్దిరోజుల్లో చేతికి వచ్చే సమయానికి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం వలన సరైన సమయానికి పంటలకు నీటిని అందించకపోతే భారీ నష్టం జరుగుతుందని తెలిపారు. ఇదే తరహాలో తిమ్మసముద్రంలో గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయని వాపోయారు. మండలంలో ఇలాంటి ఘటనలు మళ్లీ చోటు చేసుకోకుండా సరైన భద్రతను ఏర్పాటుచేయాలని రైతులు ప్రభుత్వ అధికారులను కోరారు. సుమారు 80 మంది రైతులకు సంబంధించిన పొలాల్లో విద్యుత్ మోటార్లు, స్టార్టర్‌లను పగులగొట్టి కేబుల్‌వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని వారు తెలిపారు. దీంతో రైతాంగం కేవీబీ పురం పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని మొరపెట్టుకున్నారు. సుమారు 20,30 ఎకరాల్లో వేరుశనగ, వరి పూతకు వచ్చే దశలో మేము ఎలా సాగునీరు అందించాలని పంటలను ఎలా కాపాడుకోవాలని రైతులు వాపోతున్నారు. మండలంలో యథేచ్ఛగా చోరీలు జరుగుతున్నాయని, దీనిపై పోలీసు యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టి దొంగలను నిఘా వేసి పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ సమాచారం ఎమ్మెల్యే ఆదిమూలం దృష్టికి తీసుకుపోవడంతో తక్షణ మండల కేంద్రాల్లో పరిసర గ్రామాల్లో ఈ చోరీలను నిఘా ఉంచి అరికట్టాలని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను, డీఎస్పీలను కోరారు. అనంతరం కేవీబీ పురం పోలీస్‌స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేశారు. మాకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త

మాదిగ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని ఆది వారం కుప్పంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు ఘన నివాళులు అర్పించిన అనంతరం మాదిగ అమరవీరుల త్యాగాలను స్మరిం చుకున్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు నివాళులు అర్పించారు. నియోజకవర్గ కోఇన్‌చార్జ్ వెంక టేష్ మాదిగ, మండల అధ్యక్షుడు రాజేష్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రకాష్, రామకుప్పం ఇన్‌చార్జ్ గోవిందప్ప, రామకుప్పం మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, నేతలు జయప్ప, పళని, శంకర్, సురేష్ పాల్గొన్నారు.

రెస్కోకు చేరుకున్న భారీ ట్రాన్స్‌ఫార్మర్లు

కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త

కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో)కు భారీ విద్యుత్ నిర్వహణ సామర్థ్యం కలిగిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చేరుకున్నాయి. 315కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్లు రెండు, 250కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్లు మూడు, 160కెవిఎ ట్రాన్ ్మఫార్మర్లు ఐదు ఉన్నాయి. వీటిని కుప్పంతో పాటు త్వరలో ఏర్పాటుకానున్న పరిశ్రమల అవసరార్థం తెప్పించినట్లు తెలిసింది.

రోజుకు వెయ్యిటన్నుల వ్యర్థాల నియంత్రణ : కమీషనర్

కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా మార్చేందుకు తగు చర్యలు చేపడు తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన కుప్పం సమీపంలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం కుప్పం పట్టణంలో రోజుకు రెండుపూటల చెత్త సేక రణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వ్యర్థాలను డంపింగ్‌యార్డుకు తరలించి రోజుకు వెయ్యి టన్నుల మేర సేకరించిన వ్యర్థాలను నియంత్రించడంతో పాటు వాటిని వేరు చేస్తున్నట్లు కమీషనర్ తెలిపారు.

కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

బైరెడ్డిపల్లి, మార్చి 1 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మహతీ ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ నాగరాజు (అమెరికా) వారి సహకారంతో ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి కంటి సమస్యలు ఉన్నవారు అధిక సంఖ్యలో వచ్చి పరిక్షలు నిర్వహించుకున్నారు. ఆపరేషన్ కొరకు ఎంపికైన వారిని వైద్యుల సమక్షంలో కుప్పం పిఇఎస్ హాస్పిటల్‌కు తరలించారు. పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న శ్రీ నాగరాజు గారికి శిబిరనికి వచ్చిన వారు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మహోతి ఫౌండేషన్ కార్యనిర్వాహకులు శ్రీనివాసులు, మునెప్ప , పి ఇ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆహ్లాదకరంగా ఆటల పోటీలు

తిరుపతి హెల్త్, మార్చి 1, ప్రభాతవార్త

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మెడికల్ కాలేజ్ గ్రౌండ్‌లో ఆదివారం ఆటల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ వెంకట్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గిరిబాబు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ, ఎన్ జి ఓ సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్ బాబులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గత ఏడాది నుండి కాంట్రాక్ట్ కార్మికులు పారిశుధ్య కార్మికులు సెక్యూరిటీ గార్డ్స్ సూపర్వైజర్స్‌లకు ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. నిత్యం నిరంతరం మహిళా కార్మికులు ఇంటి వద్ద పనులు అలాగే హాస్పిటల్లో నిరంతరం టెన్షన్తో కూడుకున్న ఉద్యోగాలు చేస్తూ మానసిక ఒత్తిడికి గురి అవుతున్న కార్మికులను ఒక వారం పాటు ఆహ్లాదకరంగా ఆరోగ్యకరంగా ఆటల పోటీలను పరుగు పందాలు కబాడీ క్రికెట్ లాంటి ఇతరత్రా ఆటల పోటీలను నిర్వహించడం ఒక మంచి కార్యక్రమాన్ని ఏఐటీయూసీ తీసుకోవడంను వారు అభినందించారు. రుయా హాస్పిటల్‌లో గాని మెటర్నిటీ హాస్పిటల్‌లో గాని మెడికల్ కాలేజీలోగాని ఈఎస్ఐ హాస్పిటల్‌లోగాని అన్ని యూనియన్లకు మహిళ కార్మికులే నాయకత్వం వహిస్తున్నారని, వారి సమస్యలను వాడే పరిష్కరించుకుంటూ అధికారులతో సంప్రదింపులు చేసి సమస్యలు పరిష్కారానికి చక్కటి మార్గాన్ని ఎన్నుకుంటున్నారని నాయకులుగా ఎదుగుతున్నారని కొనియాడారు. ఈ ఆటల పోటీలు వారం రోజుల పాటు కొనసాగుతాయని మార్చి 8వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గెలుపొందిన వారందరికీ బహుమతుల ప్రదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా మహేంద్ర అధ్యక్షత వహించగా ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి. పి ఆర్ ఓ కిరణ్, మేనేజర్ శంకర్, ఎన్జీవో శ్రీనివాసులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు లోకేష్, కిషోర్, సునీల్, రవి, చంద్రబాబు, ద్వారకనాథ్, చంద్ర, పురుషోత్తం, శివరాం తదితరులు పాల్గొన్నారు. ఈ ఆచల పోటీలలో సుమారు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ

గుడిపాల, మార్చి 1 ప్రభాతవార్త:

చౌక దుకాణాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను డీలర్లు సకాలంలో ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి పేర్కొన్నారు. మండల పరిధిలో బండపల్లిలో నిర్వహిస్తున్న చౌకదుకాణంను ఆదివారం ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి మాజీ ఎంపిపి అనిల్‌కుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రజలకు అందుతున్న నిత్యవసర సరుకులపై ఆరా తీశారు. డీలర్ సకాలంలో సరుకులు అందిస్తున్నాడా! తుకం సరిగ్గా వుందా! తూకంలో ఎదైనా తేడా వుందా! అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి, మాజీ ఎంపిపిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో క్షేత్ర స్థాయిలో వున్న ప్రజల వరకు సంక్షేమ పథకాలు పక్కాగా అందుతున్నాయన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ కళావతి, దేశం నాయకులు ఏకాంబరం, సుబ్రమణ్యం, హరీష్, చందు, మునిరత్నంయాదవ్, చల్లా సురేష్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను ఆదుకుంది సిఎం చంద్రబాబే

– ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీలను ఆదుకుని వేతనాలు రెండు సార్లు పెంచిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకా ంత్ పేర్కొన్నారు. ఎన్నికల్లో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంద న్నారు. చిరు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికారంలో రాగానే అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. తాగునీటివసతి, మరుగుదొడ్ల నిర్మాణంకు 86.88లక్షలు విడుదల చేసిందన్నారు. ప్రతినెలా 1న వేతనాలు అందేలా చర్యలు చేపట్టిందన్నారు. 58204మంది అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 75కోట్ల వ్యయంతో 5జి స్మార్ట్‌ఫోన్లను అందించిందన్నారు. ఏళ్ల తరబడి ఎదురు చూసిన గ్రాట్యుటీ కలను నిజం చేసిందన్నారు. ఇందుకై బడ్జెట్‌లో 20కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5వేల మినీ కేం ద్రాలను అప్‌గ్రేడ్‌చేసి టీచర్లకు పదోన్నతులు కల్పించిందన్నారు. అలాగే 5వేలమంది సహాయకుల్ని నియమించిందన్నారు. ఇప్పటికే తొమ్మిది డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి ందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక రంగాన్ని దివాళా తీయించిందని వారు చేసిన అప్పులకు వడీ డ్డలు కట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేతనాల పెంపు అంశంను వీలైనంత వరకు అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ఉద్యోగుల సంక్షేమంకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం

– ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్

కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం ప్రాంతంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు పూర్తిగా సహాయ సహకారాలు ప్రభుత్వం ద్వారా అందిస్తామని ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మహాలక్ష్మి ఎక్స్‌పోర్ట్స్ గ్రానైట్ ఫ్యాక్టరీని ఆయన ప్రారంభించారు. యువత మారె ్కట్‌లో ఉన్న అవకాశాలు అవగాహన చేసుకుని కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. త్వరలో ఇంటికో పారిశ్రామికవేత్త అవగాహన కార్యక్రమాలు చేపడ్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ యజమాని బాలకృష్ణ, నడిమూరు సర్పంచ్ సంతోష్, రెస్కో డైరెక్టర్ మురళి పాల్గొన్నారు.

ఘనంగా కుప్పం డిగ్రీ కాలేజ్ వార్షికోత్సవం

– అలరించిన గాయని సమీరా భరద్వాజ్ !!

కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త

కుప్పం డిగ్రీ కాలేజ్ 16వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. గౌరవ అతిథిగా బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థు లు ముగ్గురుమంది తిరుపతి ఎస్వీయు పరిధిలో అవార్డులకు ఎంపిక కావడం ఇక్కడి విద్యా ప్రమాణాలకు నిదర్శనమన్నారు. కాలేజ్ వైస్‌ఛైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ 16 ఏళ్లుగా ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను కెడిసి అందిస్తోందన్నారు. నాక్ గుర్తింపు పొందడం ఇందుకు నిదర్శనమన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ గాయని సమీరా భరద్వాజ్ ఈసందర్భంగా తన ఆటపాటలతో అలరింపజేశారు. అనంతరం కళాశాల పరిధిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్, కెడిసి వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బొలొరో వాహనం చోరీ

కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త

కుప్పం పట్టణం పిఇఎస్ అర్బన్ సెంటర్ వద్ద ఆపి ఉన్న జి ఇన్నోవేషన్ కంపెనీకి చెందిన ఓ బొలిరో వాహనం చోరీకి గురైనట్లు బాధితులు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆపి ఉన్న వాహనాన్ని ఎవరో పట్టుకెళ్లారని తెలిపారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

కలెక్టర్ కోసం నిరీక్షిస్తున్న యానాది వాడ

సోమల, మార్చి1 ప్రభాతవార్త

అడవిలో గుట్టల్లో బతుకుతున్న యానాదుల బ్రతుకులు చూసి చెలించి పోయిన చిత్తూరు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అప్పటికప్పుడే వారికి సంక్షేమ పథకాలు మంజూరు చేసి వారి గుండెల్లో నిలిచిపోయాడు. ఐదు నెలల క్రితం ఇరికిపెంట పంచాయతీ గువ్వలగుట్ట, పాయలగుట్ట యానాది వాడలను రహదారి సౌకర్యంలేని ఆ గ్రామాలకు ద్విచక్ర వాహనంలో వెళ్లి వారి కష్టాలను స్వయంగా చూశారు. కొందరికి ఆధార్ కార్డు లు లేకపోవడంతో రేషన్ కార్డులు కూడా లేక ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని గ్రహించాడు. వెంటనే ఆధార్ కార్డులు మంజూరు చేయాలని తాసిల్దార్ను ఆదేశించారు. 15 కుటుంబాల ప్రజలు పూరి పాకల్లో వర్షాలకు తడు స్తూ నివసించడం కళ్ళారా చూశాడు. దీంతో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా వారు పక్కా గృహాలు నిర్మించు కునేందుకు నిధులు మంజూరు చేశాడు. లబ్ధిదారులే ఇల్లు కట్టుకోవాలని వారిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు హౌసింగ్ ఏఈ గణేష్ పర్యవేక్షణలో లబ్ధిదారులు సొంతంగా ఇల్లు నిర్మించుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. హౌసింగ్ అధికారులు ఎస్ఆర్ ఆర్ ఐ స్వచ్ఛంద సంస్థ ప్రోత్సాహంతో తొందరలోనే పక్కా గృహాలు నిర్మించుకున్నారు. ప్రస్తుతం సోమల మండలం అన్నమయ్య జిల్లాలో చేరడంతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ తో పాటు, తమ గుండెల్లో కొలువైన చిత్తూరు జిల్లా కలెక్టర్ సైతం వచ్చి తమ గృహాలను ప్రారంభించాలని అంతవరకూ తాము గృహప్రవేశం చేయమని భీష్మించుకొని కూర్చొని ఉన్నారు. జిల్లా కలెక్టర్లు స్పందించి యానాది వాడలో పర్యటించి వారి గృహాలను ప్రారంభించాల్సి ఉంది

గణనాధుని దర్శించుకున్న కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, మార్చి 1 ప్రభాతవార్త:

ముంబాయి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఎస్. పాటిల్ ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ వాసు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజినాయుడు, స్థానిక ఎస్సై నరసింహులు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాత్రికుల మౌళిక వసతుల కల్పనలో రాజీ వద్దు : గువ్వల

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 1 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండకు తరలివచ్చే యాత్రీకుల మౌళిక వసతుల కల్పనలో రాజీ పడద్దని తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. ఆదివారం ఆయన అమ్మవారి దర్శనం చేసుకొన్నారు. అనంతరం కొండపై వున్న పార్కులు, పుష్కరిణి, లడ్డుపోటు తదితర ప్రాంతాలను సందర్శించారు. అమ్మవారి క్షేత్రంలో పారిశుద్యాన్ని పాటించాలన్నారు. భక్తులతో సోదరభావంతో మెలగాలన్నారు. గంగమ్మ ఆదాయం పెంచే దిశగా పనిచేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమన్నారు. అనంతరం ఆయన్ను ఆలయ మర్యాదలతో సత్కరించారు. తేదేపా నాయకులు జన్నే సుబ్రమణ్యం నాయుడు, సోమశేఖర్, పాళెంరెడ్డి, శివ, మణి, గోపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

3న బోయకొండ గంగమ్మ ఆలయం మూసివేత

చౌడేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని ఈనెల 3న మూసివేస్తునట్లు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. అమ్మవారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 3న మంగళవారం చంద్రగ్రహణం వుంటుందన్నారు. మధ్యాహ్నం 3గంటలకు గ్రహణం పడుతుందనీ, ఆగమశాస్త్రం ప్రకారం 6గంటలకు ముందుగానే ఉదయం 9గంటలకు ఆలయాన్ని మూసివేస్తున్నట్లు వివరించారు. తర్వాత 4న బుధవారం ఆలయ శుద్ధి, అమ్మవారికి అభిషేకానంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామన్నారు. భక్తులు అసౌకర్యాన్ని గుర్తించి సహకరించాలన్నారు.

గౌనితినేపల్లిలో ఘనంగా మైలేరు పండుగ

బైరెడ్డిపల్లి, మార్చి 1 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం గౌనితిమేపల్లి పంచాయతీ కేంద్రంలో ఆదివారం మైలేరు పండుగ ఘనంగా జరిగి నది ప్రతి సంవత్సరం ముందు రోజు గంగమ్మ గుడి లో పూజలు ఆచరించి మరుసటి రోజు ఎద్దుల పందు గను జరపడం ఆనవాయితీ ఈ మైలేరు పండుగలో పెద్ద ఎత్తున బహుమతులు ప్రకటించడంతో తమిళ్నాడు కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో దేశి ఎద్దులు పాల్గొన్నాయి. కార్యనిర్వాహకులు అన్ని సౌకర్యాలను కల్పించడం వలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మైలేరు పండుగ సజావుగా సాగింది.

కుటుంబ కలహాలతో చెరువులో పడి వ్యక్తి మృతి

బైరెడ్డిపల్లి, మార్చి 1 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లి పంచాయతీకి చెందిన జోగిండ్ల గ్రామ నివాసి నరసింహులు కుమారుడు మురళి (30)కుటుంబ కలహాలతో బైరెడ్డిపల్లి పెద్ద చెరువులో పడి మృతి చెందాడు. ఇతనికి గతంలో వివాహమైంది. భార్యతో విడాకులు తీసుకున్న అనంత రం,ఐదు రోజుల ముందు ఇచ్చాపురానికి చెందిన మహిళతో రెండో వివాహమైంది. బైరెడ్డిపల్లి మండల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరుహెల్త్, మార్చి 1 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలతో హాజరై అధికారులకు విన్నవిస్తే క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటిని సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.

నేడు పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరుహెల్త్, మార్చి 1 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

టీచర్ల హాజరుపై ఆంక్షలు తగదు

– రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి

చిత్తూరుహెల్త్, మార్చి 1 ప్రభాతవార్త:

విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల హాజరుపై విధిస్తున్న ఆంక్షలు తగదని రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డశేఖర్‌రెడ్డి ఆక్షేపించారు. విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల హాజరు నిబంధనలు కఠినతరం చేయడం, పని ఒత్తిడి పెంచడం, పర్యవేక్షణ తదితర ఆంక్షలతో టీచర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సమంజసం కాదన్నారు. ఎక్కడైనా టీచర్లను బెదిరిస్తే ఎదిరిస్తారని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంను ఉపాధ్యాయులు తమ హక్కుల గురించి ప్రశ్నిస్తే అణచివేత ధోరణి ప్రదర్శిస్తోందని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయలోకం గళమెత్తితే ప్రభుత్వాలు తుడిచిపెట్టుకుపోతాయని ఆయన హెచ్చరించారు. సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అయితే బాధ్యత ఎవరిదని ఆయన ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖను పూర్తిగా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అలాగే సున్నితమైన సమస్యల పట్ల రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత అధికారులు నియంతల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు ఉపాధ్యాయులకు సానుకూలంగా లేవని, కక్షసాధింపు ధోరణిని మానుకోవాలని ఆయన హితవు పలికారు. విద్యాశాఖ మంత్రి జోక్యం చేసుకుని సత్వరం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రైల్వే కోడూరు డివిజన్

అనారోగ్య వ్యక్తులకు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆపన్న హస్తం...

రైల్వే కోడూరు మార్చి 1 (ప్రభాతవార్త)

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి, ఓబులవారిపల్లి, మంగంపేట, అయ్యవారిపల్లి, తాడేవాళ్ళపల్లి గ్రామాలలో ప్రభుత్వ పెన్షన్ అందని వారికి రైల్వేకోడూరు వైసిపి సీనియర్ నేత మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి నెలకు దాదాపు 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. కటిక దారిద్రాన్ని అనుభవిస్తూ ఎటువంటి సహాయ సహకారాలు లేనివారికి ప్రతినెల బాధితులకు జీతం వలె మొదటి తేదీన ఆర్థిక సహాయాన్ని అందజేయడం ఎంతో గొప్ప విషయం అని మండలంలో పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న 16 మందికిపైగా ఫిజియోథెరపీ మరియు కాళ్ల విరిగి పక్ష వాతం తదితర అనారోగ్య బాధ్యతలకు ధ్వజారెడ్డి సహాయం చేయడం పట్ల మండలంలో ఎంతోమంది రామిరెడ్డి ధ్వజారెడ్డి ఉదార స్వభావాన్ని మండలం నుంచే కాకుండా నియోజకవర్గంలో అభిమానాన్ని సంపాదించుకున్నారు అనటంలో ఎటువంటి సందేహం లేదు.

శతాధిక వృద్ధునికి మానవతా సత్కారం.

చిట్వేలి, మార్చి 1, ప్రభాతవార్త:

మానవతా సంస్థ చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక శ్రీసాయి వికాస్ పాఠశాలలో నెలవారి సమావేశాన్ని నిర్వహించారు. విధివిధానాలను చర్చించారు. తదుపరి వందేళ్ల పూర్తి చేసుకున్న సమ్మెట పాపరాజును శతవసంత పురస్కారాన్ని పురస్కరించుకొని, సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తన చిత్రపటాన్ని, మానవతా మెమొంటోను, సంస్థ సభ్యులు ఆయనకు బహుకరించారు. ఈ వయసులోనూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న ఆయనను స్నేహితులు హితులు సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు తిరుమల విశ్వనాథం, తిరుమల రెడ్డమ్మ, ఛైర్మన్ సాయిరాం, కార్యదర్శి ముని రావు, గౌరవ సలహాదారులు రంగారెడ్డి, శ్రీనివాసులు, సమ్మెట వీరాంజనేయులు, కావేరి చంద్ర, నరసరామయ్య, శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు రవీంద్ర, ఏబీఎన్ ప్రసాద్, సిహెచ్ఎస్ సభ్యులు గాడి ఇంథియాజ్, చౌడవరం మురళి రెడ్డి, తిమ్మసాని పురుషోత్తం, గూడూరు నాగరాజు, రోళ్ళ మోహన్, కంచర్ల సుధీర్ రెడ్డి, కట్ట మోహన్, చంద్రమోహన్ నాయుడు, వెంకటసుబ్బయ్య, సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్లకు జనసేన చేయూత..

రైల్వే కోడూరు, మార్చి 1 ప్రభాతవార్త



రైల్వే కోడూరు మండలంలోని ఆటో వర్కర్లకు గౌరవ అధ్యక్షులు జనసేన సీనియర్ నేత బత్తిన గంగయ్య యాదవ్ మరియు యూనియన్ అధ్య క్షుడు సిద్దేశ్వర, గౌరవ సలహాదారుడు ఉదయ్ ఆధ్వర్యంలో జనసేన సభ్యత్వ ఉద్యమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, కోడూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పగడాల వరలక్ష్మి, గంగయ్య యాదవ్‌లను ఘనంగా ఆటో యూనియన్ సన్మానించారు. వారు మాట్లాడుతూ ఓనర్స్ మరియు వర్కర్స్ యూనియన్ కు జనసేన పార్టీ అండగా ఉంటుందని రానున్న రోజుల్లో సభ్యత్వం నమోదును మరింత పార్టీ ఉద్యమంలో పనిచేసి జనసేనకు అండగా ఉంటామని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, క్రమశిక్షణ, ఆయన బడుగు బలహీన వర్గాల మీద చూపుతున్న ప్రేమ అభిమానాలను చూసి జనసేన పార్టీ సభ్యత్వాలను తీసుకుంటున్నామని యూనియన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్ తెలియజేశారు. ఆటో యూనియన్ సభ్యులందరికీ కుటుంబ సభ్యులకు కూడా సభ్యత్వ రుసుమును మేమే చెల్లిస్తామని రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, వరలక్ష్మి ప్రకటించారు. ఆటో యూనియన్ కార్యాలయానికి స్థలమును కూడా కేటాయించి భవనాన్ని కూడా యుద్ధ ప్రాతిపదికన నిర్మించి ఆటో యూనియన్ కు అండగా ఉంటామని బత్తిన గంగయ్య యాదవ్ విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 90 మంది ఆటో యూనియన్ వాళ్ల సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ నాయకులు యానాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి కూల్చివేత...ఉదయానికి ఆనవాళ్లు లేని వైనం

సత్యవేడు, మార్చి 1 ప్రభాతవార్త: సత్యవేడు మండలం ఇరుగుళం పంచాయతీకి చెందిన కొల్లడం మెట్టలోని సర్వే నెం.1లో నేసమని అనే న్యాయవాది కరుణాకరన్ తల్లి పేరిట 1.91 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో సుమారు 30 లక్షలు విలువ చేసే సీసీ మిద్దె ఇల్లు ఇటీవల కరునాకరన్ నిర్మించుకున్నారు. ఈ ఇంటిని ఫిబ్రవరి 26 తేదీ రాత్రి న్యాయవాది కరుణాకరన్ కుటుంబ ఇంట్లో లేని సమయం చూసి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు హిటాచీలు, టిప్పర్ లారీలతో వెళ్లి రాత్రి 12 గంటల తరువాత ఇంటిని పూర్తిగా కూల్చి శకలాలను సహితం అక్కడి నుంచి దూరంగా తరలించేశారు. ఉదయం ఇంటికి తిరిగి వచ్చి చూసిన బాధితుడు కరుణాకరన్ ఇల్లు కనపడకపోవడంతో లబోదిబోమంటూ రోధించారు. భయానికి వాతావరణంలో షాక్‌కు గురైన బాధితుడు ఎటు తోచక ఆస్పత్రుల పాలయ్యాడు. ఆదివారం సంఘటనా స్థలంలో ప్రెస్ మీట్ నిర్వహిస్తూ బాధితుడు కరుణాకరన్ కన్నీరు మున్నీరయ్యారు. ఆయన మాట్లాడుతూ తాను ఒక దళిత కుటుంబానికి చెందిన వాడినని, ఏపీఐఐసీ అధికారులు గత సంవత్సరం డిసెంబరు నెలలో తమకు నోటీసులు ఇచ్చారని, ఆ నోటీసులో కేవలం స్థలాన్ని మాత్రమే నమోదు చేసి ఉన్నారని ఇంటిని నమోదు చేయలేదని వాపోయారు. వెంటనే స్పందించిన తాము ఆర్డీవో సూళ్లూరుపేట వారిని, జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించి అనేక ఫిర్యాదులు చేశామన్నారు. ఫలితం లేకపోవడంతో విజయవాడకు హై కోర్టు స్టే నిమిత్తమై గురువారం పయనమై వెళ్లానన్నారు. కుటుంబాన్ని బంధువుల ఇళ్లకు పంపి ఇంటిని తాళం పెట్టామన్నారు. ఈ మధ్యకాలంలో తమ ఇల్లు ఖాళీ చేయాలంటూ అక్కడ నివాసం ఉండడానికి వీలు లేదంటూ పలువురు ఫోన్ చేసి ఫోన్‌లలో తాను బెదిరించినట్లు ఆయన వాపోయారు. శ్రీసిటీకి సంబంధించిన మనుషులే కారణమని ఆయన వాపోయారు. తన ఇంటిని మాత్రమే తనకు ఇస్తే చాలు అంటూ ఎంతో ఇష్టంగా నిర్మించుకున్నానని అంటూ గూడు లేక వీధిన పడ్డానన్నారు. పలువురు స్థానికులు స్పందిస్తూ పోలీసు అధికారులు స్పందించి దర్యాప్తు జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలపై అవగాహన సదస్సు

– సూపర్‌వైజర్ రాజేశ్వరి

కేవీబీ పురం, మార్చి 1 ప్రభాతవార్త:

కేవీబీ పురం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిరోధం, పీడిత పిల్లల రక్షణ కోసం అమల్లో ఉన్న ఫోక్సో చట్టాలపై సూపర్‌వైజర్ రాజేశ్వరి, కల్పలత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సూపర్‌వైజర్ మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం నేరమని బాల్య వివాహాలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, గ్రామస్తులకు నేరంగా పరిగణించబడడంతో పాటు, ఫోక్సో యాక్ట్ చట్టం కింద శిక్షార్హులు, చట్టపరమైన పరిణామాలు, ఈవ్‌టీజింగ్, అలాగే 18 సంవత్సరాల లోపు వయసులో ప్రేమ సంబంధాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మైనారిటీ తీరని మహిళ సంరక్షణకు సంబంధించిన చట్టాలపై విద్యార్థులను ఉద్దేశించి స్పష్టంగా వివరించారు. మైనర్ బాలికలకు బాల్య వివాహం చేస్తే సంబంధిత కుటుంబ సభ్యులు, నిర్వాహకులు రెండేళ్ళ జైలు శిక్షకు గురయ్యే అవకాశం ఉంటుందని, లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధించబడు తుందన్నారు. సమావేశంలో అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయాలి

ఎంపిపి బాలం యుగంధర్ రెడ్డి

చిన్నగొట్టిగల్లు, మార్చి 1 ప్రభాతవార్త:

అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గూర్చి అన్ని శాఖల అధికారులతో చర్చించారు. అలాగే చంద్రగిరి ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ ప్రదీప మాట్లాడుతూ సుపోషిత్ గ్రామపంచాయతీ అభియాన్‌కు నెల్లుట్లవారి పల్లె గ్రామపంచాయతీ ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. దేశంలోనే పోషకాహార లోపం లేని భారత్ దిశగా పురోగతిని వేగవంతం చేయడానికి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 26ఫిబ్రవరి2026న గ్రామపంచాయతీ అభియాన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా నెల్లుట్లవారి పల్లె గ్రామపంచాయతీ ని పోషకాహార లోపం లేని గ్రామపంచాయతీగా తిరుపతి జిల్లా నుండి ఎంపిక చేశారని అని అన్నారు. దీనికి సహకరించిన సర్పంచ్, అన్ని శాఖల అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు ఆయాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా తల్లి తండ్రి లేని పిల్లలకు కేంద్ర ప్రభుత్వం రూ 4 వేలు ప్రతి ఏడాది అందజేస్తుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారి ధనలక్ష్మీ   మ్మ మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా చూసుకుంటామన్నారు. బత్తిన వారి పల్లెలో త్రాగునీటి సమస్య ఉందని ఎంపీటీసీ నిర్మల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ స్వరూప, సింగల్ విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్, వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి, ఎంపీడీవో గిడ్డయ్య, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, ఎస్ఐ కృష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి ధనలక్ష్మీ   మ్మ, ఉద్యానవన శాఖ అధికారి ఆసియా, ఏపీఎం సిద్ధరామయ్య, ఏపీవో భార్గవి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్త యనమండల గిరిబాబుకి ఇంటర్నేషనల్ అవార్డు

తిరుపతి హెల్త్, మార్చి 1, ప్రభాతవార్త

తిరుపతికి చెందిన ప్రముఖ యువ వ్యాపారవేత్త నిత్యశ్రీ డిస్ట్రిబ్యూటర్స్ అధినేత యనమండల గిరి బాబు థాయిలాండ్ ఫార్మర్ డిప్యూటీ ప్రధాని చేతుల మీదుగా అత్యంత ప్రతిష్టాత్మక ఇంటర్నే షనల్ బిజినెస్ కాంక్లేవ్ ఆన్ గ్లోబల్ బిజినెస్ ఆపర్చునిటీస్ కార్యక్రమంలో మోస్ట్ రిలయబుల్ కంపెనీ లీడర్షిప్ అచీవర్స్ - 2026 ఇంటర్నేషనల్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న వ్యక్తుల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఈయన ఏకైక వ్యక్తి కావడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నతమైన క్వాలిటీ కలిగి ఉన్న వస్తువులను అందుబాటులో ఉండే ధరలతో బిల్డింగ్ నిర్మాణంలో ఉపయోగించే వివిధ రకాల వస్తువులను నిత్య శ్రీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జిల్లాలోని వివిధ డీలర్లకు బిల్డింగ్ కాంట్రాక్టర్లకు కస్టమర్లకు అందిస్తున్నామని, వీరందరి సహాయ సహకారాలతో ఈ అవార్డు నాకు రావడం జరిగిందని ఆయన తెలియజేస్తూ ఈ సందర్భంగా కస్టమర్లకు కుటుంబ సభ్యులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు తనతో కలిసి శ్రమిస్తున్న టీం అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన తుడా ఛైర్మన్

తిరుపతి హెల్త్, మార్చి 1, ప్రభాతవార్త

తిరుపతిలోని అశోక నగర్ మొదటి లైన్‌లో ఏర్పాటు చేసిన అనంత న్యూరో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి టుడా ఛైర్మన్, డాలర్స్ గ్రూప్ అధ్యక్షులు సి. దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రజలకు సేవా దృక్పథంతో ఉత్తమ వైద్య సేవలు అందించి ప్రజల ఆరోగ్య సమస్యలు నివారించడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ అనంతకిరణ్ కుమార్ (న్యూరో సర్జన్), డాక్టర్ బల్లారపు గిరిజా కుమారి (అనస్థీషియాలజిస్ట్ హెల్త్ అండ్ ఫిట్నెస్ నిపుణులు) మాట్లాడుతూ మెదడు, న్యూరో స్పైన్ మరియు నర సంబంధిత వ్యాధులకు అత్యాధునిక సదుపాయాలతో 24 గంటల అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంఎల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డీఎస్పీ శ్రీనివాసులు, ప్రముఖ వైద్యులు, బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది, ఆహ్వానితులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

-కమిషనర్ మౌర్య

తిరుపతి,మార్చి 1ప్రభాతవార్త:

సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య కోరారు. నేడు సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులను 0877 -2227208 కి ఫోన్‌చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

ఘంటసాల గానం అజరామరం

ఆయన విగ్రహానికి పూజలు

తిరుపతి,మార్చి 1ప్రభాతవార్త:

గానామృతంతో తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఘంటసాల గానం అజరామరమని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. తిరుపతిలో రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ఘంటసాల అభిమానులు నెలమొదటిన ఆదివారం ఉదయం తమ అభిమాన గాయకున్ని స్మరించుకుంటూ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఘంటసాల అభిమాని రామకృష్ణ మొదలియార్ ని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్ర మంలో రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి,సభ్యులుతొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకటేశ్వరులు,ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం , తులసి రామ్ నాయుడు, టీచర్ తిరుమలయ్య, తదితరులు పాల్గొన్నారు

విశ్రాంత ఉద్యోగులకు గ్లూకోమీటర్ల పంపిణీ

రేణిగుంట మార్చి 1 ప్రభాతవార్త.



రేణిగుంట సి ఆర్ యస్ విశ్రాంత ఉద్యోగులకు సికింద్రాబాద్‌కు చెందిన వినాయక ఏజెన్సీస్ సమకూర్చిన రక్తంలోని చక్కెర పరీక్షకు వినియోగించే గ్లూకో మీటర్లను ఏఐ ఆర్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 85 గ్లూకోమీటర్లు పెన్షనర్స్ రేణిగుంట ప్రముఖ వైద్యులు డాక్టర్ బ్రహ్మానందం చేతుల మీదుగా అందుకున్నారు. రైల్వే విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ఎప్పటికీ కట్టుబడి ఉంటామని ఏఐఆర్ఆర్ఎఫ్ జోనల్ ఉపాధ్యక్షుడు ఆర్.ఎం.విజయ్ కుమార్ తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు సహకరిస్తున్న జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ గ్లూకోమీటర్లు సమకూర్చిన సికింద్రాబాద్ వినాయక ఏజెన్సీకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

వైసీపీలో చేరిన యువకులు

నాగలాపురం, మార్చి 1 ప్రభాతవార్త:

నాగలాపురం పట్టణంలో వెస్ట్ దళితవాడకు చెందిన కొంత మంది యువకులు నాగలాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు పూలమాల వేసి సన్మానం చేసి పార్టీలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ పేద ప్రజలకు మంచి చేయాలని నిరంతరం శ్రమిస్తున్న జగన్ వెంట నడిచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అదే విధంగా పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లాసర్, తిరుమలై, సెల్వపాండి, రాజేష్, విక్రమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో భాస్కర్ సేవలు అపారం

ఉద్యోగ విరమణ

తొట్టంబేడు,మార్చి 1 ప్రభాతవార్త శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు మండలాల్లో పని చేసిన దొర్నాదుల భాస్కర్ విద్యాశాఖలో అందిం చిన సేవలు అపారమని మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఇక్కడి జిల్లా పరిషత్‌బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మానాన్ని ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా వచ్చిన అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో విద్యాశాఖ కీలకమన్నారు. ఆ శాఖలో విశిష్ట సేవలందించిని భాస్కర్ ఉద్యోగ విరమణ బాధాకరమే కానీ ప్రభుత్వ కొలువులో తప్పదన్నారు.ఆయన సేవలు భావి తరాల ఉద్యోగులకు మార్గదర్శకం కావాలన్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షురాలు ఉన్నం నిర్మల మాట్లాడుతూ తొట్టంబేడు మండలంలో విద్యాసమస్యల పరిష్కారానికి భాస్కర్ ఎంతో చొరవ చూపారన్నారు.తాము ఏ సమస్య చెప్పినా ఎంతో జవాబుదారి తనంతో పరిష్కరించే వారన్నారు. ఆయన హాయంలో విద్యాశాఖలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు.ఈ సందర్భంగా భాస్కర్‌ను ఉపాధ్యాయులు పూల మాలలతో దుశ్శాలువలతో సత్కరించారు.ఈసమావేశంలోఉన్నంనిర్మల,మునికృష్ణారెడ్డి,ఫజల్,మాలతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళ టైలర్స్‌ను సత్కరించిన సత్యసాయి సమితి

శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని సత్యసాయి సమితి సారధ్యంలో ఆదివారం మహిళా టైలర్స్‌ను సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ముత్యాలమ్మగుడి వీధిలోని సత్య సాయి మందిరంలో సమితి నిర్వాహకులు కన్వీనర్ పాండురంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో మహిళల ప్రాధాన్యతను వివరించారు.నేడు సమాజంలో మహిళల పాత్ర కీలకంగా ఉందన్నారు. టైలరింగ్‌లో ప్రతిభ కల్గిన మహిళలను సత్కరించాలని సమితి భావించినట్లు పాండురంగయ్య వివరించారు. మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తూ తీర్చి దిద్దుతున్న టైలర్ మాస్టర్ ఎం.సరితను సన్మానం చేసారు.ఈ కార్యక్రమాల్లో సత్యసాయి కమిటి సభ్యులు మురుగేశన్, సుబ్బయ్య, లలితమ్మ, సుబ్బమ్మ, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

'చదవటం మా కిష్టం'లో విద్యార్థులు పాల్గొనాలి!

గ్రంథాలయ ఛైర్మెన్

తొట్టంబేడు,మార్చి 1 ప్రభాతవార్త గ్రంథాలయాలను ప్రజలకు అం దుబాటులో తీసుకురావటానికి విన్నూత్న పథకాలను రూపొందించి అమలుచేస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ రెడ్డి వారి గురువారెడ్డి వివరించారు. ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం శ్రీకాళహస్తి ప్రధమ శ్రేణి గ్రంథాలయంను ఆకస్మికంగా సందర్శించినట్లు వివరించారు. గ్రంథాలయంలో పిరియాడిక్స్‌ను పరిశీలించారు. అతి పురాతనమైన ఈ గ్రంథాలయానికి కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డిజిటల్ గ్రంథాలయాన్ని తీర్చి దిద్దుటకు ప్రతిపాదనలు పంపినట్లు ఆయన వివరించారు. మండలస్థాయిలోని గ్రంథాలయాల్లో అన్ని సదుపాయాలు కల్పనకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వాన్ని అభ్యర్థించనున్నట్లు గురువారెడ్డి వివరించారు.విద్యార్థి దశ నుంచి విజ్ఞానం కోసం ప్రతి ఒక్కరు గ్రంథాలయంలో ఉన్న పురాతన పుస్తకాలను పఠించాలన్నారు.నేడు మన సమాజంలో బట్టి పెట్టడం రాయటం మరచి పోవటం జరుగుతుందని ఈ వాతావరణం నుంచి విద్యార్థులను మళ్ళించుటకు అవసరమైన గ్రంథాలను ఉంచుటకు ప్రయత్నం జరుగుతుందని వివరించారు.ఇక మీదట ప్రతి ఆదివారం ఒక్కొక్క గ్రంథాలయాన్ని పరిశీలిస్తానని అంతేకాక అక్కడ 'చదవటం మా కిష్టం' అనే కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల మనోభావాలను గ్రంథాలయాల్లో ఏం సదుపాయాలు కావాలో తెలుసుకొని అందుకుతగ్గట్లుగాఏర్పాట్లుచేస్తామన్నారు.ఆయనతోపాటుశాఖా గ్రంథాలయ అధికారి ఏ. హరికృష్ణ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రవైటు పాఠశాలల్లో 25శాతం ఉచిత సీట్లు

శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త

పేద,ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులకు ప్రవేటు పాఠశాలల్లో 1వ తరగతిలో 25శాతం ఉచిత సీట్లు ఉంటాయని ప్రభుత్వం ఎపి ఆర్‌టియి అడ్మిషన్లు-2026-27కు అనుమతించినట్లు ప్రకటన వెలువడింది. ఇందుకు దరఖాస్తులు మార్చి 10లోపల సమర్పించాలని పేర్కొనింది. రాష్ట్రంలోని ప్రైవేటు/సిబిఎస్ఇ/ఐసిఎస్ఇ రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో వర్తిస్తుందని పేర్కొన్నారు. కంప్యూటరైజ్డ్ లాటరీ విధానం ద్వారా ఎంపిక చేయబడుతుందన్నారు. ట్యూషన్ ఫీజులను ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు జనన సర్టిఫికేటు,ఆదాయ ధృవీకరణ,కుల ధృవీకరణ,చిరునామా రుజులు ఆధారాలను పొందుపరచాలన్నారు. దరఖాస్తులు ముత్యాలమ్మగుడివీధిలోని ఏడుగంగమ్మల ఆలయం పక్కన గల మీ సేవ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని వివరించారు.

లక్ష్యంతో చదువుకో ఉత్తమ ఫలితాలు లభిస్తాయి

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 1 ప్రభాతవార్త:

కృషి, పట్టుదలతో లక్ష్య సాధన కోసం చదువుకుంటే ఉత్తమ ఫలితాలు లభిస్తాయని పదో తరగతి విద్యార్థులకు కల్లివెట్టు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేశారు. మార్చి 16 నుంచి జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు సంబంధించి శనివారం రాత్రి వేళలో కల్లివెట్టు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటి వద్దకు చేరుకుని విద్యాభ్యాసన పరిశీలించిఉత్తమ ఫలితాల గురించి పలు సూచనలు, సలహాలు వివరించారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో రాత్రి పూట పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో టీవీలు, సెల్‌ఫోన్, ట్యాబ్‌లకు దూరంగా ఉంచి తల్లిదండ్రులు సైతం పిల్లలను ఇంటి వద్ద చదువుకునేందుకు ప్రశాంత వాతావరణం కల్పించి బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రతి రోజు సాయంత్రం నిర్వహించ పరీక్షల్లోను తాజాగా జరిగిన ప్రీ ఫైనల్ పరీక్షల్లో సాధించిన బాధ్యతగా లక్ష సాధన కోసం ప్రత్యేక పర్యవేక్షణ చూపాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు వాణి, తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, ఉపాధ్యాయులు సురేష్ బాబు, నాదెండ్ల మురళి, దాసులు రాత్రి పూట సందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీఎస్‌హెచ్‌ఎంల ఉద్యమ కార్యాచరణకు సన్నద్ధం

పుత్తూరు రూరల్, మార్చి 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో పీఎస్‌హెచ్‌ఎం సమస్యల పరిష్కారం కోసం అధికారులకు నివేదిస్తామని, సమస్య తీవ్రతపై నినాదిస్తామని తరువాత ఆందోళనకు సిద్ధం అవుతామని ఏపీపీఎస్ హెచ్‌ఎం అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఆదివారం తెలిపారు. పుత్తూరులో ఆదివారం జరిగిన ఏపీపీఎస్‌హెచ్‌ఎం తిరుపతి జిల్లాశాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉపాధ్యాయ బదిలీల సమయంలో బలవంతంగాస్కూలు అసిస్టెంట్లను పీఎస్‌హెచ్‌ఎంలుగా పంపించారని వివరించారు. జిల్లా స్థాయిలో సీనియారిటీ జాబితాలో పీఎస్‌హెచ్‌ఎంలుగా పని చేస్తున్న స్కూలు అసిస్టెంట్లను వారి సబ్జెక్టుల సీనియారిటీ జాబితాలో చేర్చాలని కోరారు. జిల్లా ఉపాధ్యాయ సీనియారిటీ జాబితాను సవరించి, రాబోయే బదిలీల కంటే ముందుపీ పీఎస్‌హెచ్‌ఎంలుగా పని చేస్తున్న స్కూలు అసిస్టెంట్‌ని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కొన్ని జిల్లాలో విడుదల చేసిన స్కూలు అసిస్టెంట్ల సీనియారిటీ జాబితాలో పీఎస్‌హెచ్‌ఎం, ఎస్ఏలుగా పని చేస్తున్న వారి పేర్లు కనిపించకపోవడంపై నిరసనగళం ఇవ్వక తప్పడం లేదని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఇ.శ్రీనివాసులు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు వి.వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రాజు, ఉపాధ్యక్షులు ఆర్.శేఖర్ ఆచారి, వై.శ్రీధర్, జి.మురళి పాల్గొన్నారు.

శివధామంలో అగ్గిపెట్టిన ఆకతాయిలు

రేణిగుంట మార్చి 1 ప్రభాతవార్త



రేణిగుంట మండలం గాజులమండ్యం శివధామం (స్మశాన వాటిక) లో శనివారం రాత్రి కొంతమంది గుర్తుతెలియని ఆకతాయిలు గడ్డికి నిప్పు పెట్టారు. ఎండాకాలం కావడంతో గడ్డి బాగా రాజుకొని అగ్ని కీలలు వ్యాపించి శివధామం చుట్టూ కంచె పక్కన నాటిన చెట్లు కొన్ని పాక్షి   కంగా మరికొన్ని పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. గత రెండు సంవత్సరాల క్రితం నాటి,ఎంతో కష్టపడి పెంచిన చెట్లు అగ్నికి ఆహుతి కావడం బాధాకరం. రుద్ర భూమిలో అగ్గి పెట్టాల్సిన ఆవశ్యకత ఏమిటో అర్థం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జువ్వల ధనుంజయ రెడ్డి ఉదయం శివధామం చేరుకొని అదుపుకాని మంటలను నీటి ట్యాంకర్ ను పిలిపించి అదుపు చేశారు. పాక్షి   కంగా కాలిన మొక్కలు,చెట్లకు నీరు పట్టించారు. అందమైన పూలు పూచే మొక్కలు, చల్లని నీడ ఫలాలనిచ్చే చెట్లు అగ్నికి ఆహుతి అవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ చర్యకు పాల్పడిన వారిపై ఆగ్రహం వ్యక్తం

తిరుపతి డివిజన్

ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

తిరుపతి విద్య, మార్చి 1 ప్రభాతవార్త

స్థానిక కొత్త పల్లిలో ఉన్న నలంద హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్ర మానికి పాఠశాల కరస్పాండెంట్ ఓ వెంకట రమణారెడ్డి, డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు హాజరయ్యారు.కార్యక్రమం ప్రారం భంలో పదవ తరగతి విద్యార్థులు దీపప్రజ్వలనతో వేడుకలకు శ్రీకారం చుట్టారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలను స్పష్టంగా నిర్ధేశించుకుని కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థుల శ్రద్ధ, క్రమశిక్షణను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మా నాలు అందజేశారు. చివరగా పదవ తరగతి విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పాఠశాల జ్ఞాపకాలను చిరస్మరణీయంగా నిలుపుకుంటామని తెలిపారు. కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

సుప్రీంకోర్టు సీజేని కలిసిన విద్యార్థి నాయకుడు

తిరుపతి విద్య, మార్చి 1 ప్రభాతవార్త

నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్య క్షులు సుందరరాజు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్య కాంతన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలంలోని దామినేడు వద్ద కోర్టు సముదాయాల భూమి పూజలో పాల్గొన సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తికి ఆయన పుష్పగుచ్చం అందించి సత్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయ మూర్తిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని, జస్టిస్ సూర్యకాంత్ ఇచ్చిన సందేశం లా విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని తెలిపారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా సాటిన వేదాంతు

తిరుపతి విద్య, మార్చి 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 118 మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ స్కోర్ సాధించడం ద్వారా జెఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో సత్తా వేదాంతం విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారని వేదాంతు సహ వ్యవస్థాపకుడు ఆనంద్ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జెఈఈ మెయిన్స్ 2026 సెషన్ 1లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. 118 మంది వేదాంతు విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ స్కోర్ చేయడంతో, ఈ ప్రాంతంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఏపీ, తెలంగాణలో అత్యధికంగా సాధించిన వారిలో సాహిల్ బి ప్రథమస్థానంలో ఉన్నాడు. అతను 99.72 శాతం సాధించాడు. భాస్కరబట్ల సాయి ఆదిత్య 99.51 శాతం, డిఎం అశ్వత్ 99.34 శాతంతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ ముగ్గురు ఈ ప్రాంతం నుండి అధిక స్కోరర్ల జాబితాలో ఉన్నారు. ముగ్గురు వేదాంతు విద్యార్థులు 99.5 శాతం కంటే ఎక్కువ స్కోర్ చేశారు. 10 మంది విద్యార్థులు 99 శాతం మార్కును దాటారు. దీనిద్వారా టాప్ పర్సంటైల్ బ్రాకెట్లలో స్థిరమైన పనితీరును వేదాంతు ప్రతిబింబిస్తుందని మరోసారి నిరూపితం అయ్యిందన్నారు. విద్యా రంగంలో వస్తోన్న అభివృద్ధి, మార్పునకు సంకేతం వేదాంతు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల అంతటా 17 లెర్నింగ్ సెంటర్స్ ను నిర్వహిస్తోంది.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

ఐసెట్ దరఖాస్తులకు నేటితో ముగియనున్న గడువు .

తిరుపతి విద్య, మార్చి 1 ప్రభాతవార్త

ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్2026 ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువు సోమవారంతో ముగియనుంది. గత నెల 5వ తేదీ నుంచి ఐసెట్ కు ధరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికీ ధరఖాస్తు చేసుకోని విద్యార్థులు అపరాధరుసుము లేకుండా సోమవారం సాయంత్రంలోపు ధరఖాస్తుచేసుకోవాలనిఅధికారులుసూచించారు.కాగా ఐసెట్ ప్రవేశ పరీక్ష మే నెల 2న నిర్వహిం చనున్నారు.

నెటిక్స్‌ సైకలాజికల్ డ్రామా అక్యూజ్డ్ స్ట్రీమింగ్.

తిరుపతి విద్య, మార్చి 1 ప్రభాతవార్త

ప్రేక్షకులను ఆలోచనలో ముంచెత్తే సైకలాజికల్ డ్రామా అక్యూజ్డ్ ఇప్పుడు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్ ఫ్లిక్స్‌లో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ అవుతోంది. అనుభూతి కశ్యప్ దర్శకత్వంలో, ధర్మ ప్రొడక్షన్స్ నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం ఆరోపణల నేపథ్యంలో వ్యక్తిగత జీవితం, సామాజిక తీర్పులు, భావోద్వేగ అసౌకర్యాలను లోతుగా పరిశీలిస్తుంది. ఈ చిత్రంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డా.గీతికా సేన్ పాత్రలో కొంకణా సేనశర్మ నటించగా, మీరా పాత్రలో ప్రతిభ రంటా కనిపిస్తారు.సంచలనాత్మకతకు దూరంగా, ఈ చిత్రం అనిశ్చితి, బలహీనత, భావోద్వేగ సంక్లిష్టతలను ప్రశాంతంగా అన్వేషిస్తూ ప్రేక్షకులను తీర్పు ఇవ్వకుండా ఆలోచించమని ఆహ్వానిస్తుంది. ఈ సందర్భంగా నటి కొంకణా సేన్ శర్మ మాట్లాడుతూ గీతికా పాత్రలో అంతర్గత సంఘర్షణను చూపించడం తనను ఎంతో ప్ర భావితం చేసిందన్నారు. నిశ్శబ్దం, భావప్రధాన నటనపై ఆధారపడిన కథలను నెట్ ఫ్లిక్స్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతిభా రంటా మాట్లాడుతూ మీరా పాత్ర నమ్మకం, సందేహం మధ్య చిక్కుకున్న భావోద్వేగస్థితిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. అధికారం, భావన, సందేహం యొక్క ధరను ప్రతిబింబించే అక్యూజ్డ్ ఇప్పుడు నెట్ ఫ్లిక్స్‌ స్ట్రీమింగ్ అవుతోంది.

అమెజాన్ ఆఫర్లతో ప్రోటీన్ వారోత్సవం.

తిరుపతి విద్య మార్చి 1 ప్రభాత వార్త

ప్రపంచ ప్రోటీన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెజాన్.ఇన్ ప్రోటీన్ వారోత్సవాన్ని ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో ప్రోటీన్ ఉత్పత్తులపై 45శాతం వరకు తగ్గింపు ఆఫర్ను ప్రకటించింది. వేప్రోటీన్, ప్లాంట్‌అండ్‌ఆస్ట్ ఆధారిత ప్రోటీన్, సప్లిమెంట్లు, ప్రోటీన్ బార్స్, రెడీ టు డ్రింక్ పానీయాలు వంటి విభిన్న ఎంపికలు కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయి. ప్రొఫెషనల్ అథ్లెట్ల నుంచి ఫిట్నెస్ ఆసక్తిగల వినియోగదారుల వరకు ప్రతిఒక్కరి అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు అందిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఈ వారోత్సవంలో భాగంగా అమెజాన్.ఇన్లో మజిల్ బ్లేజ్, ద హోల్ ట్రూత్, కాస్మిక్స్, ఐసోప్యూర్, అవ్వతార్, న్యూట్రాబే, డైమటైజ్ న్యూట్రిషన్, వెల్బీయింగ్ న్యూట్రిషన్, ఆప్టిమమ్ న్యూట్రిషన్, మిల్లియమ్, ట్రూబేసిక్స్ తదితర ప్రముఖ బ్రాండ్లు అందుబాటులో ఉండనున్నాయి. అమెజాన్ సంప్రదాయ పౌడర్లతో పాటు సౌకర్యవంతమైన ఫార్మాట్లలో పోషకాహారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. వినియోగదారులు తమ ఫిట్నెస్ అవసరాలకు అనుగుణంగా తక్షణం ఉత్పత్తులు పొందవచ్చు.

అవిలాల పంచాయతీబోరు కబ్జాకు యత్నం

-అడ్డుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్

తిరుపతిరూరల్, మార్చి01 ప్రభాతవార్త:



అవిలాల గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 145లో ఉన్న పంచాయతీ తాగునీటి బోరును అక్రమంగా కబ్జా చేసేందుకు చేసిన యత్నాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారు. గ్రామానికి ప్రాణాధారంగా ఉన్న ఈ బోరును స్వాధీనం చేసుకునేందుకు కొందరు ప్రయత్నించ గా... సమాచారం అందుకున్న వెంటనే సర్పంచ్ చెందిలి వెంకటరమణ, వైస్ సర్పంచ్ కవిత గోపాల్ సంఘటనా స్థలానికి చేరుకుని కబ్జా ప్రయత్నాన్ని నిలువరించారు. గ్రామ ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోరును వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించుకోవడం సహించమని సర్పంచ్ స్పష్టం చేశారు. ప్రజా ఆస్తుల పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా అవిలాల టిడిపి అధ్యక్షుడు సాంబశివరావు మాట్లాడుతూ పంచాయతీ ఆస్తులపై ఎలాంటి అక్రమాలు జరిగినా పార్టీ తరపున కఠినంగా ఎదురు నిలుస్తామని తెలిపారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకుని ప్రజాప్రతినిధులకు మద్దతు తెలిపారు. తాగునీటి వనరులపై ఎలాంటి దురాక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

చురుగ్గా జరుగుతున్న సప్లయ్ ఛానెల్ మరమ్మతు పనులు

విజయపురం, మార్చి 1 ప్రభాతవార్త:

మండలంలోని పన్నూరు ఇరిగేషన్ సప్లయ్ ఛానెల్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. 4 లక్షల రూపాయ లతో పనులు చేపడుతున్నట్లు ఇరిగేషనన ఏఈఈ ప్రశాంత్ తెలిపారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సర్వతో ప్రభుత్వం సప్లయ్ ఛానెల్ పనులకు నాలుగు లక్షలు మంజూరు చేసిందన్నారు.

ట్రాయ్ సమావేశం

తిరుపతి,మార్చి 1ప్రభాతవార్త:



ట్రాయ్ సభ్యులు సమావేశం పెనుమూరులోని వెలుగు సమావేశపు హాల్ లో జరిగింది. ట్రాయ్ సౌజన్యంతో కాగ్ సభ్యుడు రూరల్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యములో గ్రీవాన్స్ రెడ్రెస్సల్ అను ప్రోగ్రాము మీద మహిళలకు అవగాహన కల్పించారు. ట్రాయ్ కాగ్ మెంబెర్ పి.చిట్టిబాబు మాట్లాడుతూ టెలికామ్ వినియోగదారులకు మెరుగైయినా సేవలు అందించడమే ట్రాయ్ లక్ష   ్యం అన్నారు.ఏపీఎం చిరంజీవి మా ట్లాడుతూ మహిళలు ఆర్థిక లావాదేవీలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీదుకోవాలని, మోస పూరిత ప్రకటనాలకుమోసపోరాదనీతెలిపారు.రిటైర్డ్‌హెడమాస్టర్‌గంగాధరం ,మహిళవిభాగపు సి. సి. లు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే...విమర్శలు : టిడిపి నేతలు

సూళ్లూరుపేట, మార్చి 1 ప్రభాతవార్త: నియోజకవర్గంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజలను పక్కదారి పట్టించేందుకే లేనిపోని విమర్శలు చేస్తున్నారని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాలకు చెందిన తెలుగుదేశం నేతలు తెలిపారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహం ఆవరణలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యేగా నెలవల విజయశ్రీ గెలుపొంది ఒక సంవత్సరం 10 నెలలు గడిచిందని, ఈ కాలంలో నియోజకవర్గానికి సంబంధించి చెరువులు, సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు సుమారు 78 కోట్ల రూపాయలు తీసుకొచ్చారని తెలిపారు. ప్రస్తుతం సూళ్లూరుపేటలో ప్రధాన సమస్యగా ఉన్న చెంగాళమ్మగుడి వద్ద కాళంగి నదిపై నూతన వంతెన, వాటంబేడు వద్ద కాళంగి నదిపై గ్రాయను నిర్మాణానికి సంబంధించి త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో ఎమ్మెల్యే ముందంజలో ఉన్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సూళ్లూరుపేట పట్టణంలో కనీసం ఆర్అండ్‌బి రోడ్డు కూడా వేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. ఎమ్మెల్యే విజయశ్రీ ఆధ్వర్యంలో విశాలమైన ఆర్అండ్‌బి రోడ్డును పట్టణంలో వేసి పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, పార్టీ సీనియర్ నేత తిరుమూరు సుధాకర్‌రెడ్డి, బొమ్మన పళణి, సెల్వం, వేమసాని శ్రీనివాసులునాయుడు, పాకం వెంకట సుబ్బయ్య, ఇవి సురేష్, దంతాల రవి, పర్వతరెడ్డి చంద్రారెడ్డి, అలవల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వ్యవస్థలో సమగ్ర మార్పులు : ఎమ్మెల్యే

వెంకటగిరి, మార్చి 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య, పోషణ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఉచిత పోషకాహారం అందిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగన్‌వాడీ కార్యకర్తల సేవలకు గుర్తింపు లభిస్తోంది. ఎక్కడా అంగన్‌వాడీ సేవలు నిలిచిపోకుండా నిరంతరం కృషి కొనసాగుతోంది. అవసరమైన చోట్ల అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి దృష్టి సారించారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో సుమారు 86.68 లక్షల మంది లబ్ధిదారులు సేవలు పొందుతున్నారు. అంగన్‌వాడీ సిబ్బందికి ఒక నెల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా 58,204 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, పర్యవేక్షకులు, ఆశా వర్కర్లు సేవలందిస్తున్నారు. 75శాతం కేంద్రాలకు 5బి ట్యాబ్‌ల ద్వారా డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అంగన్‌వాడీ సేవల ద్వారా 70 శాతం వరకు పిల్లలలో పోషకాహార లోపం తగ్గిందని అధికారులు వెల్లడించారు. అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, గ్రామీణ మహిళలు, చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్‌ల ఉచిత విద్యుత్తు

- కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి శివానందం

వెంకటగిరి, మార్చి 1 ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల పాలనలో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఇందులో భాగంగానే సెలూన్ షాపులకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్తు 200 యూనిట్లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. ఆదివారం కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం వెంకటగిరిలో విస్తృతంగా పర్యటించారు. వెంకటగిరిలో పర్యటిస్తూ సెలూన్ షాపులను సందర్శించి 200 యూనిట్లు ఉచితం విద్యుత్ అమలవుతున్న తీరును పరిశీలించారు. అనంతరం పోలేరమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా విలేకరులతో కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతిపాలైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కామకూరు కోటేశ్వరరావు, జే గురవయ్య, ఎం వరదరాజులు, ఆర్ ప్రకాష్, కే ప్రకాష్, సిహెచ్ కోటేశ్వరరావు, కొక్కంటి వెంకటేష్, జొన్నవాడ శివ, కే కలియుగ కృష్ణ, బి వెంకటేష్, పి దినేష్, బి చిరంజీవి, బి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వరదరాజస్వామి ఆలయం ఎప్పటికి పూరైయ్యేను!

స్థపతి నిర్లక్ష్యం...నిర్మాణంలో జాప్యం

శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిధులకు కొరత లేదు.కానీ ఎందుకో ప్రసన్న వరదరాజస్వామి ఆలయం నిర్మాణంలో ఏళ్ళుగా ముందుకు సాగటం లేదు.స్థపతి నిర్లక్ష్యం నిర్మాణానికి శాపంగా మారింది.వైకాపా పాలనలో మొదట నాలుగు కోట్లతో పునర్నిర్మాణానికి ప్రతిపాదించిన ఆలయ నిర్మాణం వారి హయాంలోనే రూ.7కోట్లకు పెంచుకు న్నారు. బాగున్న ఆలయాన్ని పడగొట్టారు. కొత్త ఆలయం నిర్మిస్తామని అరచేతిలో స్వర్గం చూపారు. అయితే వారి హయాంలో పునాదులు దాట లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చొరవ చూపారు. కాంట్రాక్టర్లను పరుగులు తీయించారు.ఆయన ఎంత పరుగులు తీయాలన్నా ఒకరిద్దిరు అధికారుల తీరుతో నిర్మాణం జాప్యం జరుగుతుంది. స్థపతి నిర్లక్ష్యంతో పేర్చిన రాళ్ళను మళ్ళి తొలగించే పరిస్థితి చోటు చేసుకుంది.

వరదరాజస్వామి ఆలయ నిర్మాణంలో పలు లోసుగులు:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఒకే ఒక వైష్ణవ దేవాలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం. పట్టణ నడిబొడ్డులో గల ఈ ఆలయాన్ని నాడు ఈ ప్రాంతాన్ని పరిపాలించిన రాజులు నిర్మించుకున్నారు. నగరి వీధిలోని వారి మందిరాల నుంచి రాణులు సరాసరి ఇక్కడ పూజలు చేయించు కోవటానికి గతంలో ఇక్కడ ఉన్న భక్త కన్నప్ప ఆలయాన్ని, విగ్రహాన్ని తరలించి ఇక్కడ వైష్ణవాభి మానులైన రాజులు ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని నిర్మించారు. రూ.4కోట్ల ప్రతిపాదనలతో ప్రారంభించిన అంశం చివరకు రూ.7కోట్లకు చేరింది. వారి పాలన ఐదేళ్ళలో నిర్మాణానికి పలు అవరోధాలు ఆవహించాయి. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నపుడు కాంట్రా క్టర్లతో చర్చించి, కుప్పం నుంచి రాయిని తెప్పించారు. అయితే వారి పదవి కాలం పూర్తి కావటంతో నిర్మాణం ఆగిపోయింది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం ఇక్కడ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడుగా బొజ్జల సుధీర్‌రెడ్డి గెలవటంతో ఈ ఆలయ నిర్మాణానికి సంబంధించి చొరవ చూపారు.సంబంధిత కాంట్రాక్టర్ తమ గ్రామానికి చెందిన వారే కావటంతో చర్చించారు. రాయి సమస్య ఉందని వివరించటంతో వెంటనే ఎంఎల్ఏ శ్రీకాంత్‌తో చర్చించారు. నిర్మాణానికి అవసరమైనన్ని రాళ్ళను తెప్పించారు. ఇక్కడ పనులు పర్యవేక్షిస్తున్న స్థపతి చక్కగా పనులు నిర్వహించే వారు. అయితే ఆయనను కొంత కాలం ఆలయంలోని మింట్ పర్యవేక్షణకు నియమించారు. దాంతో ఆయన ప్రసన్నవరదరాజస్వామి ఆలయ నిర్మాణం గురించి పట్టించు కోలేదు.మళ్ళీ అక్కడకు బదిలి చేయటంతో నిర్మాణంలో లోపం ఉందంటే రాష్ట్ర స్థపతికి నివేదిక పంపారు.9,10 లేయర్స్‌లో ఏర్పాటు చేసిన బొమ్మలో లోపం ఉందంటూ గుర్తించారు. ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్మాణం 18లేయర్ల రాయితో పూర్తి చేయాలి. ఇప్పటికైనా సంబంధిత స్థపతి భేషిజాలతో పనులకు అంతరాయం లేకుండా దైవ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సి న అవసరం ఉంది.

చిరుతదాడిలో దూడ మృతి...ఆందోళనలో రైతులు

చౌడేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త : చిరుతదాడిలో దూడ మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధిత రైతు కథనం మేరకు... మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ ముదిరెడ్డిపల్లికి చెందిన గిరికి పశువుల మంద వుంది. యదావిధిగా రైతు ఉప్పరపల్లి అటవీ ప్రాంతానికి పశువులును మేతకోసం తీసుకెళ్ళాడు. ఈక్రమంలో సాయంత్రం దూడ కనిపించకుండా పోయింది. వెంటనే ఇతర రైతుల కలసి అడవిలోకి వెళ్ళారు. అడవిలో పెద్దఒక్కిరి వద్ద అప్పటికే దూడను చిరుత చంపేసిన విషయాన్ని గుర్తించినట్లు గిరి తెలిపాడు. గత మూడు నెలల క్రితం ఇదే ప్రాంతంలో కృష్ణారెడ్డికి చెందిన పాడావును చంపితినేసిందనీ, రెండు, మూడు నెలలకొకసారి పశువులను చిరుత పొట్టన పెట్టుకొంటోందని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం జూదంలా మారిన ప్రస్తుత సమయంలో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నామనీ, చిరుత వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వారు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి చిరుత బారినుంచి పశువులను కాపాడాలని కోరుతున్నారు.

ఘనంగా శ్రీ పెద్దపల్లి గంగమ్మ షికారోత్సవం

కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త: స్థానిక కొత్తపేటలోవెలసిన శ్రీ పెద్దపల్లి గంగమ్మ షికా రోత్స వాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యే క పూజల అనంతరం ఉత్స వాన్ని ప్రారంభించారు. పట్టణ పురవీధుల్లో బాణసంచా కాల్చుతూ అమ్మవారిని ఊరేగించగా భక్తులు పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త బివి శివకుమార్ మాట్లా డుతూ అమ్మవారి జాతర నిర్వహణకు నెలముందు సంప్రదాయ రీతిలో షికారోత్స వంను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 5న అమ్మవారి జాతరకు కొడిగట్టి ప్రారంభం అవుతుందన్నారు. కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ సెల్వరాజ్, వెంకటేష్, సురేష్, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

నేర నిరోధక విభాగం ఏఎస్పీగా శ్రీనివాసులు

తిరుపతి,మార్చి 1ప్రభాతవార్త: తిరుపతి జిల్లా క్రైమ్ విభాగం అదనపు ఎస్పీగా ఆర్ల శ్రీనివాసులు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బ రాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆయనకు అభినందనలు తెలియజేసి, జిల్లా పరిధిలో చోరీలు, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిశీలన, సైబర్ నేరాల నివారణ, మహిళలు ,దివ్యాంగుల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు.

ఆన్లైన్ మోసాలు...సైబర్ నేరాలపై విస్తృత అవగాహన

తిరుపతి, మార్చి 1 ప్రభాతవార్త: పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో మమేకమై ఆన్లైన్ మోసాలు,సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలు, కాలనీలు, విద్యాసంస్థలు, వాణిజ్య ప్రాంతాల్లో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని జాగ్రత్తలు వివరించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు.

కామదేను వాహనంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుడు

పుత్తూరు రూరల్, మార్చి 1 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో 54వ సంవత్సరం మాసి ఉత్సవాలు సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కామధేను వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలోని మూల ఉత్స వ విగ్రహాలకు అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో పరివార దేవతలకు కూడా అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

త్రివేణీ సంగమ స్వర్ణముఖీనది కలుషితమయం

-సిఎంకు, జిల్లా కలెక్టర్‌కు శ్రీవారి భక్తుడు నవీన్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి

చంద్రగిరి, మార్చి 1 ప్రభాతవార్త: త్రివేణీ సంగమంగా పిలువబడే స్వర్ణముఖీనది కలుషితమై నదీ పరివాహక ప్రాంతంలోని ముక్కోటి (ముక్కంటి) భక్తులను అనారోగ్య సమస్యలకు గురి చేస్తున్నట్లు తిరుపతివాసి, శ్రీవారి భక్తుడు నవీన్‌కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్వర్ణముఖీనదీ తీరాన వెలసియున్న శ్రీఅగస్త్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ఆలయ ధర్మకర్త మొగిలి ఇందుమౌళిరెడ్డిని ఘనంగా సన్మానించారు. స్వర్ణముఖీనది సంరక్షణకు ప్రభుత్వ సహకారాన్ని కోరుతూ ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. తిరుపతి జిల్లా, పాకాల మండలం, శంఖంపల్లి వద్ద నుండి ప్రారంభమైన భీమా నది, ఆరేపల్లి రంగంపేట సమీపంలోని శేషాచల అడవుల నుండి ప్రవహించే కళ్యాణీ నది, తొండవాడ వద్ద ప్రవహిస్తున్న బంగారు వర్ణ స్వర్ణముఖీనదిలో సంగమించడంతో త్రివేణీ సంగమంగా వేయేళ్ళకు పైగా ఫరిఢవిల్లుతున్న పవిత్రనది నేడు విషతుల్యమై విలవిలలాడుతున్నట్లు ఆవేదన చెందారు. భీమా, కళ్యాణీ, స్వర్ణముఖీ ఉపనదుల కలయికతో ఏర్పడిన స్వర్ణముఖీనది గత కొన్నేళ్ళుగా కలుషిత వ్యర్థాలతో నిండుకుని పర్యావరణానికి, ప్రజలకు పెను ముప్పుగా మారుతున్నట్లు తెలిపారు. స్వర్ణముఖి నదిలో పడవేస్తున్న మాంసాహార వ్యర్థాలను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ ఆయా పంచాయతీల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పాటు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.

శ్రీ పల్లికొండేశ్వర దేవస్థానంలో ఘనంగా ప్రదోష పూజలు

నాగలాపురం, మార్చి 1 ప్రభాతవార్త: నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పల్లికొండేశ్వర స్వామి సన్నిధంలో ఆదివారం సాయంత్రం నందీశ్వరునికి వైభవంగా ప్రదోష పూజలు నిర్వహించారు. ప్రదోషం సందర్భంగా శ్రీ నందీశ్వరస్వామి వారికి ఏకకాలంలో ప్రదోష పూజలు వైభవంగా నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి, అమ్మవార్లను,ప్రదోష నందీశ్వర స్వామివారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి, దీప నైవేద్యాలు, మహాదీపారాధనలు నిర్వహించారు. ఈ ప్రదోష పూజకు ప్రసాదం, ఉష్పాలంకరణ, ఉభయ దాతలుగా తిరుపతికి చెందిన ఎస్ఎస్‌బీఎస్ ప్రసాద్, చెన్నైకి చెందిన పిక్స్ గ్లోబల్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్ చెన్నైకి చెందిన శ్రీనివాస్ మిల్క్ ప్రైవేటు లిమిటెడ్ వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అలాగే వచ్చిన దాతలకు శ్రీ పల్లికొండేశ్వర దేవస్థానం ఆలయచైర్మన్, పాలకమండలి సభ్యులు కార్య నిర్వహణ అధికారిణి పి.లత ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు కె.శ్రీనివాసులు, ఎస్.కృష్ణయ్య, కె.కవిత చంద్రశేఖర్, డి.నాగభూషణమ్మ, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సూళ్ళూరుపేట డివిజన్

లయన్స్ క్లబ్‌చే ఉచిత కంటి వైద్యశిబిరం

సూళ్లూరుపేట, మార్చి 1 ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరం విజయవంతమైంది. ఆదివారం స్థానిక శ్రీనాగేశ్వర స్వామి దేవస్థానం కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ వైద్యశిబిరాన్ని ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్ ప్రారంభించారు. చెన్నై శంకర్ నేత్రాలయ మిషన్ ఫర్ విజన్, డిబిసిఎస్ వారి సహకారంతో ఈ శిబిరాన్ని చేపట్టారు. నేత్ర వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులచే పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చెన్నైకి తరలించి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు రీజియన్ కార్యదర్శి ఆదిశేషారెడ్డి, అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి అరుణకుమారి, ట్రెజరర్ జానకి, మధుసూదన్‌రావు, అప్పారావు, రాధాకృష్ణరావులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో కార్డెన్ సెర్చ్

సూళ్లూరుపేట, మార్చి 1 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు నేతృత్వంలో సూళ్లూరుపేట పట్టణ ంలోని సూళ్లూరు ప్రాంతంలో ఆదివారం వేకువ జామున కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎటువంటి అనుమతులు, పత్రాలు లేని 8 మోటార్ బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎస్ఐ అజయ్‌కుమార్, శ్రీహరికోట ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణం

నాయుడుపేట, మార్చి 1 ప్రభాతవార్త: మండలంలోని పెరికిలింపాటి కండ్రిగ గ్రామంలో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు తెలుగుదేశం పార్టీ నాయకులు బల్లి ముత్యాలయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం సహకారంతో తమ గ్రామం అయిన పెరికలంపాటి కండ్రిగలో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపట్టినట్లు టిడిపి నేత బల్లి ముత్యాలయ్య తెలియజేశారు.

సుబ్బారెడ్డికి...ఎమ్మెల్యే నివాళి

వాకాడు, మార్చి 1 ప్రభాతవార్త: మండలం ముట్టెంబాక గ్రామంలోని మారంరెడ్డి సుబ్బారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం మృతి చెందిన మారంరెడ్డి సుబ్బారెడ్డి చిత్రపటానికి గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు, మృతి చెందిన సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుడైన శ్రీహరిరెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వాకాడు టిడిపి మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, వాకాడు సొసైటీ అధ్యక్షులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్‌రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయలు కృష్ణమూర్తి, దువ్వూరు జనార్ధన్‌రెడ్డి, తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి మోహన్ రావు, పసుపులేటి రాజయ్య, దయాకర్, రామలింగారెడ్డి, అరుణ్ కుమార్, బుజిగేంద్ర రావు, ధనంజయ, అవినీష్ వెంకటాద్రి, స్థానిక నేతలు తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వాకాడు, మార్చి 1 ప్రభాతవార్త: మండలం ముట్టెంబాక గ్రామంలోని టిడిపి నేత, మాజీ సర్పంచ్ పంది జయమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. సమాచారం మేరకు ఆదివారం శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఏ అవసరం వచ్చినా తాను ఉన్నానని కుటుంబ సభ్యుడు పంది శేషయ్యకు మనోధైర్యం ఇచ్చారు.

డాక్టరేట్ గ్రహీత టియంఆర్‌కు ఘన సన్మానం

నాయుడుపేట, మార్చి 1 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో ఉత్తమ విద్యాభివృద్ధి సాధించి, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను అందుకున్న టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్‌రెడ్డిని, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. అమెరికన్ యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత తంబిరెడ్డి మనోహర్‌రెడ్డిని ఆదివారం నాయుడుపేట పట్టణంలోని మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు. అలాగే నాయకులు గొట్టిపాటి రవీంద్ర రెడ్డి, ముప్పాళ్ళ గోపాల్‌రెడ్డి, గోవా మాధవయ్య, కుప్పుగారి సుబ్రహ్మణ్యం, చెన్నూరు సుబ్బరామి రెడ్డి, బైరు ఈశ్వరయ్య,పాలవల్లి రవికుమార్, పలువురు నాయకులు డాక్టరేట్ గ్రహీత టిఎంఆర్‌కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రధాన న్యాయమూర్తికి ఘనంగా వీడ్కోలు

రేణిగుంట, మార్చి1 ప్రభాతవార్త: భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్‌కు ఆదివారం రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు లభించింది. ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లాలలో జరిగే కార్యక్రమాలను ముగించుకొని తిరుగు ప్రయాణమైన ఆయనకు రేణిగుంట విమానాశ్రయం నందు ఉమ్మడి జిల్లా ప్రిన్సి పల్ జడ్జి అరుణ సారిక, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, ప్రోటోకాల్ మెజిస్ట్రేట్ కోటేశ్వరరావు, రేణిగుంట తాహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు తదితరులు వీడ్కోలు పలికారు. విమానాశ్రయం విఐపి లాన్‌లో న్యాయమూర్తికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఎంతో ప్రసిద్ధి గాంచిన లేపాక్షి రోజ్ వుడ్‌తో తయారు చేసిన శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ చిత్రపటాన్ని బహుకరించారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

తిరుపతి హెల్త్, మార్చి 1 ప్రభాతవార్త: శిల్పారామం తిరుపతిలో వారాంత సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా వివిధ నృత్య బృందాలు అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జయంతి స్కూల్ ఆఫ్ కూచిపూడి చిత్తూరు విద్యార్థులు కింది నృత్య ప్రదర్శనలు అందించారు. సుధాకర్, ఏఓ, ఖాదర్, కల్చరల్ ఏఓ, రాధాకృష్ణ, ఏఈ ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేసి, నృత్య గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని విజయవంతంగా ముగిసింది.

గ్రామాల అభివృద్ధి సీఎం చంద్రబాబు కే సాధ్యం

-ఆర్టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం



కుప్పం, మార్చి 1 ప్రభాతవార్త గ్రామాల అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పైపాల్యం పంచాయతీలో 17 లక్షలతో నూతనంగా నిర్మించే సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి గ్రహణం పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే గ్రామాల అభివృద్ధికి తగు నిధులు కేటాయించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు .గ్రామాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్లు, బిటి రోడ్లు ,డ్రైనేజీల నిర్మాణం, వీధిదీపాల ఏర్పాటు, తాగునీటి వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన రైతులకు గోకులం షెడ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పీసీ. సాంబశివం, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్ ,కనీస వేతనాల మండలి సభ్యుడు శరవణ, క డా సభ్యుడు రామచంద్ర, తెలుగు యువత అధ్యక్షుడు కనకరాజు, మాజీ సర్పంచ్ వ ల్లెప్ప, కో క్లస్టర్ ఇంచార్జ్ వేడి తదితరులు పాల్గొన్నారు.